జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 10 సెప్టెంబర్ 2025 పేజీలు : 14



2 లో..




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ



## విద్యార్థిని దశ నుండే ఉద్యమాల బాట

వార్త 3లో



## త్రిబుల్ ఆర్ పై..
# కోమటిరెడ్డి బ్రదర్స్ చెరోదారి



- త్రిబుల్ ఆర్ రోడ్డును సవాల్ గా తీసుకున్న మంత్రి వెంకట్ రెడ్డి
- దక్షిణ భాగం భూ బాధితుల వైపు రాజగోపాల్ రెడ్డి
- మునుగోడు నియోజకవర్గంలో 50 గ్రామాలలో 1000 ఎకరాల వరకు భూసేకరణ
- హెచ్ఎండిఏ ముందు ధర్నా చేసిన బాధితులు



సంస్థాన్ నారాయణపురం,

సెప్టెంబర్ 09, (ప్రజాజ్యోతి) : నల్లగొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి బ్రదర్స్ త్రిబుల్ ఆర్ రోడ్డు విషయంలో చెరోదారి పట్టడం తో ఇటు అధికారులు అటు బాధితులకు మధ్య రగడ ప్రారంభమైంది. రానున్న మూడేళ్లలో త్రిబుల్ ఆర్ రోడ్డు ను పూర్తి చేసి సత్తా చాటుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లుగా ప్రకటిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వంలో రోడ్లు భవనాల శాఖను నిర్వహిస్తున్న నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్రిబుల్ ఆర్ రోడ్డు ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పూర్తి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోదరుడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభు త్వంలో మంత్రి పదవిని ఆశించి నిరాశకు...మిగతా 2లో

## ఉత్తరప్రదేశ్ రాష్ట్ర సర్పంచుల బృందం పర్యటన



చౌటుప్పల్ సెప్టెంబర్ 9 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సర్పంచుల బృందం మంగళవారం పర్యటించింది. పర్యటనలో భాగంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు,అంగన్వాడీ కేంద్రం, పల్లె దవాఖాన, పారిశుద్ధ్య పనులను వారు పరిశీలించారు. అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన సమావేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బొజ్జ సందీప్ కుమార్ వైద్య,ఐసిడిఎస్ అధికారులు గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య, అభివృద్ధి, వైద్య ఆరోగ్య సేవల వివరాలను సర్పంచుల బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడిఆర్డిఎస్ సురేష్, డిఎల్పిఓ ప్రతాప్ నాయక్, ఎంపీ ఓ అంజిరెడ్డి పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, విజయ్,జలంధర్,రజిత,గీత, ఎమ్ ఎల్ హెచ్పి లు అన్నపూర్ణ, వంశీ, ఆశ వర్కర్లు యశోద, శోభ, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో జయంతి వేడుకలు



నల్గొండ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)

ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా,జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచనల మేరకు అడిషనల్ ఎస్పి రమేష్ చిత్ర పటానికి పూలమాల వేసి మాట్లాడుతూ ..ప్రజా కవి, స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాళోజి సేవలు మరువలేనివవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ శ్రీనివాసులు, ఆర్.ఐ సంతోష్, డి.పి.ఓ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ



చిట్యాల సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి ప్రతినిధి):

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమంలో భాగంగా మోటివేషనల్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మోటివేషనల్ వక్త గూడూరు అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పట్టుదల క్రమశిక్షణ ఉన్నత లక్ష్యాలను సాధించే ధైర్యం కలిగేలా ప్రేరేపించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని అన్నారు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న కాపర్తి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భూపాల్ రెడ్డి, చిట్యాల ప్రధానోపాధ్యాయులు బి సుశీల, ఉపాధ్యాయులు చిలకరాజ శ్రీనివాస్, ఇందిరా, కవిత ప్రసన్న, మంజుల, సాదిక్, తిరుమల, బాలకృష్ణ, అష్రఫ్ అలీ, చంద్రశేఖర్, రేగులగడ్డ నరసింహ గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, గంగాపురం భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాసరలో శరన్నవరాత్రి ఉత్సవాలు

బాసర,

బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్22వ తేది నుంచి దసరా మహోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. అక్టోబర్ 3వ తేది వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు గురించి చర్చించారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలు, వివిధ మండపాలకు ప్రతి ఏడాది మాదిరిగానే విద్యుత్‌దీపాలతో అలంకరించాలని అందుకు సంబంధించి పనుల కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు,అక్షరాభ్యాసాలకు లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఇవో తెలిపారు.

# ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు ఘన నివాళులర్పించిన ముఖ్యమంత్రి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: ప్రజల్లో చైతన్య దీప్తిని రగిలించి జీవితాంతం వారి గొంతుకగా బతికిన ప్రజా కవి శ్రీ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని.. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఘన నివాళులర్పించారు. స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తిని నింపిన మహనీయుడని స్మరించుకున్నారు.ఉప రాష్ట్రపతి ఎన్నిక నేపథ్యంలో ఎంపీలకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశంఈరోజు ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వారితో కలిసి అల్పాహారం స్వీకరించి.. ఓటింగ్ పై దిశా నిర్దేశం చేశారు.

# ట్రిబుల్ ఆర్ పై..కోమటిరెడ్డి బ్రదర్స్ చెరోదారి

### ట్రిబుల్ ఆర్ రోడ్డును సవాల్ గా తీసుకున్న మంత్రి వెంకట్ రెడ్డి

### దక్షిణ భాగం భూ బాధితుల వైపు రాజగోపాల్ రెడ్డి

### మునుగోడు నియోజకవర్గంలో 50 గ్రామాలలో 1000 ఎకరాల వరకు భూసేకరణ

### హెచ్ఎండిఏ ముందు ధర్నా చేసిన బాధితులు

(మొదటి పేజీ తరువాయి)

గురైన విషయం అందరికీ తెలిసిందే. అప్పటినుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిపై సంచలన వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నారు. ఈ సమయంలో దక్షిణభాగం ట్రిబుల్ ఆర్ భూ బాధితులకు అండగా ఉంటానంటూ ప్రకటించి సంచలనంగా మారారు. అన్న వెంకట్



రెడ్డి ట్రిబుల్ ఆర్ భూసేకరణకు ఆదేశాలు ఇప్పిస్తుండగా, ఇదే సమయంలో ట్రిబుల్ ఆర్ రోడ్డు మారాలంటే ప్రభుత్వం మారాలేమో అంటూ రాజగోపాల్ రెడ్డి బాధితుల వైపు ప్రకటించి రాష్ట్రంలో సంచలనం సృష్టించారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మంత్రి వెంకట్ రెడ్డి ట్రిబుల్ ఆర్ రోడ్డు వెంట పడి వెంట వెంటనే అధికారులతో సమీక్షలు చేసి చర్యలు తీసుకుంటూ ఉత్తర భాగం భూ సేకరణ పూర్తి కావిస్తున్నారు. ఓవైపు ఉత్తరభాగం భూసేకరణ పూర్తికావస్తుండగా, దక్షిణ భాగం వైపు కొద్ది మార్పుల సర్వే తో భూసేకరణ కోసం హెచ్ఎండిఏ వెబ్సైట్ ద్వారా నోటిఫికేషన్ వెలువరించారు. ఈనెల 15 వరకు భూ బాధితులు అధికారులకు వివరణ ఇచ్చుకోవడానికి అవకాశం కల్పించారు. ఆ తర్వాత పూర్తిస్థాయిలో భూసేకరణ నోటిఫికేషన్ వెలువరించడానికి చర్యలు చేపట్టనున్నారు. నల్లగొండ జిల్లాకే చెందిన కోమటిరెడ్డి బ్రదర్స్ ఒకరు ట్రిపుల్ రోడ్డు పూర్తి కావాలని ముందుకు సాగుతుండగా, మరొకరు బాధితుల వైపు నిలిచి అలైన్మెంట్ ను మార్చాలని, లేనిపక్షంలో మార్కెట్ ధర చెల్లించే వరకు విశ్రమించేది లేదంటూ ప్రకటిస్తుండడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉంటున్న ఇద్దరు అన్నదమ్ములు చెరొక దారిన నిలవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## మునుగోడు నియోజకవర్గంలో వెయ్యి ఎకరాల వరకు భూసేకరణ

ఉత్తర దక్షిణ భాగాలలో కలిపి మునుగోడు నియోజకవర్గం లోని 4 మండలాలలోని సుమారు 50 గ్రామాలలో వెయ్యి ఎకరాల వరకు భూ సేకరణ చేయనున్నట్లుగా తెలుస్తుంది. రోడ్డుతో పాటు రింగు రైలు కోసం కూడా ఒకేసారి 330 ఫీట్ల వెడల్పుతో భూ సేకరణను చేపట్టనున్నారు. రోడ్డు, రైలు మార్గాల కోసం భూసేకరణ చేయనుండడంతో అత్యధిక మంది రైతులు తమ భూములను కోల్పోతున్నామని ఆందోళన చెందుతున్నారు. భూముల రేట్లు పెరగడం వల్ల విలువైన భూములను కోల్పోవాల్సి వస్తుందని ధర్నాలకు ఆందోళనలకు దిగుతున్నారు. చౌటుప్పల్ మండలంలో ఉత్తర భాగంలో చిన్న కొండూరు నేలపట్ల తాలసింగారం ఎస్ లింగోటం లింగోజిగూడెం పంతంగి చౌటుప్పల్ రెవెన్యూ గ్రామాలలో ట్రిబుల్ ఆర్ కు భూములు తీసుకుంటుండగా, ఉత్తర భాగంలోనూ తంగడపల్లి, చౌటుప్పల్, చింతలగూడెం రెవెన్యూ గ్రామాలలో భూసేకరణ చేయనున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో కోతులాపురం, గుడిమల్కాపురం, చిమిర్యాల, కంకణాలగూడెం, సర్వేల్, పుట్టపాక, ఐట్టోని బావి, దేవి రెడ్డి గూడెం, లింగం వారి గూడెం గ్రామాలలో భూసేకరణ చేయనున్నారు. గట్టుప్పల మండలంలోని గట్టుపల్, తెరెటిపల్లి, వెలమ కన్ని రెవెన్యూ గ్రామాలలో భూసేకరణ చేయనున్నారు. మర్రిగూడ మండలంలో మర్రిగూడెం, బట్లపల్లి, దామర భీమనపల్లి, మేటి చందాపూర్, నామాపూర్, ఇందుర్తి, సరంపేట, వట్టిపల్లి రెవెన్యూ గ్రామాలలో భూసేకరణ జరగనున్నది. ఈ రెవెన్యూ గ్రామాలతో పాటు అదనంగా ఆయా గ్రామ పరిధిలోని గ్రామాల నుంచి భూములు పోతుండడంతో బాధితులు ఆందోళన బాటపట్టారు. ఇటీవల సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పలు గ్రామాలకు చెందిన భూ బాధితులు ధర్నాలు నిర్వహించారు.

## హెచ్ఎండిఏ కార్యాలయం ముందు ధర్నా

ట్రిబుల్ ఆర్ ఉత్తర దక్షిణ భాగం రోడ్డు లో భూములు కోల్పోతున్న రైతులు సోమవారం హెచ్ఎండిఏ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. తమ విలువైన భూములను రోడ్డుకు ఇవ్వమని స్పష్టం చేశారు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో ఇవ్వాల్సి వస్తే మార్కెట్ ధరను చెల్లించాల్సిందేనని భూమికి భూమిని ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.


# ఏజెన్సీ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు

### అప్రమత్తంగా ఉండాలని వైద్యులహెచ్చరిక

ఏలూరు,

వానాకాలంలో సీజనల్ వ్యాధులు చెలరేగితే ప్రజలకు కష్టాలు మరింతగా పెరుగుతాయి. యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబంధిత, కీటక సంబంధిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, భౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా జిల్లాలోని మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాటులో ఉండే ఆర్ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారని చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటివ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్న మవుతోంది. ఇప్పటికీ జిల్లాలో ఉన్న ప్రాథమిక, ఉప కేంద్రాల్లో సిబ్బంది సంఖ్య పరిమితంగా ఉన్నప్పటికీ వారు కూడా సరిగ్గా విధులకు హాజరు కాక పోవడం వల్ల గిరిజనులకు వైద్యం అందని ద్రాక్షగా మారుతుందన్న అభిప్రాయాలు ఉన్నాయి. సమస్యాత్మక గ్రామాల్లో దోమల నుంచి రక్షణ కోసం దోమతెరలను పంపిణీ చేశామని వైద్యాధికారులు తెలిపారు.

# విద్యార్థిని దశ నుండె ఉద్యమాల బాట



**చింతపల్లి సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**

**ఓ పక్క కుటుంబ బాధ్యతలు మరోపక్క విద్యభ్యాసం**

**భర్త సహకారంతో రాజకీయాలవైపు అడుగులు**

**అధికార పార్టీ అభ్యర్థిపై ఎంపిటీసీగా విజయం**

**నిత్యం ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం**

**చింతపల్లి మండలంలోని బీజేపీ మహిళ నాయకురాలు ఎగిరిశెట్టి అనిత**

**వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన ఎంతోమంది మహిళా మణులు ఉన్నారు. భారత రాజ్యంగ నిర్మాణంలో పాల్గొన్న మహిళలు,క్రీడా, విద్య, రాజకీయ నాయకులుగా ఎదిగిన వారు ఎంతోమంది ఉన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మహిళలు విద్యానభ్యసిస్తూ, ఉద్యోగలు చేస్తూ స్థిరపడ్డారు. నేటి సమాజంలో సతీమనుల ఇష్టాకష్టాలు తెలుసుకుంటూ వారికి అండగా నిలిచి ప్రోత్సహించే పతులు చాలానే ఉన్నారు. ఇలాంటి మహిళనే చింతపల్లిలోని రాజకీయంగా ఎదుగుదలకు అడుగులు వేస్తు ముందుకు సాగుతుంది.**

ఇక వివరాల్లోకి వెళ్తే మునుగోడు మండలం పులిపల గ్రామానికి చెందిన ఎగిరిశెట్టి అనిత తన బాల్య జీవితం నుండే కష్టపడే మనస్తత్వం..... మండలంలోనే ప్రాథమిక విద్యను అభ్యసిస్తూ తల్లితండ్రులకు ఆసరగా ఉంటు చదువు ఎళ్ళదిసింది. ఇలా పులిపల గ్రామంలోనే తన బాల్యజీవితం గడిపింది. ప్రాథమిక విద్య పూర్తి అయినంక అనంతరం నల్గొండ జిల్లా కేంద్రంలో ఎన్జీ కాలేజీలో డిగ్రీ చదువుతున్న సమయంలో



స్టూడెంట్ యూనియన్ అయినా ఏబీవీపీకి ఆకర్షతురాలైంది. దీంతో ఏబీవీపీ స్టూడెట్ యూనియన్ లో వివిధ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటు విద్యార్థిని దశనుండే ఉద్యమాలు చేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది. ఏబీవీపీలో వివిధ క్యాడర్ లో పని చేస్తూ బీజేపీ నాయకుల సహకారంతో ఇప్పుడు బీజేపీ రాష్ట్ర



నాయకురాలిగా ఎదిగింది. డిగ్రీ పూర్తి చేసిన అనంతరం చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామానికి చెందిన ఎగిరిశెట్టి శ్రీశైలం ను వివాహం చేసుకుంది. శ్రీశైలం పోలీసు డిపార్ట్మెంట్ లో ఉద్యోగం చేస్తూ తన సతీమణి



అనితకి సపోర్ట్ గా నిలవడంతో రాజకీయ ప్రవేశం చేసింది. ఓ పక్క చదువుతూనే మరోపక్క గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకునేది. అనిత ఉన్నత చదువులు ఎంఏ. బిఈడి చదివి కూడ భర్త సహకారంతో బీజేపీ పార్టీలో మంచి నాయకురాలిగా గుర్తింపు తెచ్చుకుంది. బీజేపీ పార్టీలో తన ప్రస్తావనం మొదలవడంతో పార్టీ ఆదేశాల మెరకలు గ్రామ శాఖ నాయకురాలి నుండి రాష్ట్ర స్థాయి నాయకురాలిగా అంచలంచలుగా ఎదుగుతూ ముందుకు సాగింది. ఇలా బీజేపీ పార్టీలో వివిధ పదవి బాధ్యతలు చేపడుతూ తన సొంత ఖర్చులతో గ్రామంలో కొన్ని సమస్యలు పరిస్కారం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక మొదటిసారిగా టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అప్పుడు ఏ ఇతర పార్టీలు టిఆర్ఎస్ పార్టీని డీకొనే పరిస్థితి లేదు.. కానీ గ్రామాలల్లో మాత్రం అక్కడక్కడ టిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఆందోళనగా ఉండేది...... రెండోసారి 2019 లో



కూడ టిఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వచ్చింది. అయితే ప్రభుత్వం ఏది ఉన్న ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తూ ముందుకు సాగుతుంది. పార్టీ సపోర్ట్ తో పాటు అనిత భర్త శ్రీశైలం సహాయ, సహకారం ఉండటంతో ఎలాంటి సమస్యలు ఎదురైనా లక్ష్యంవైపు అడుగులు వేస్తుంది. అప్పటికి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరేస్తామనే ధీమాతో ఉంది......గత స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండడంతో ప్రధాన పార్టీలు సైతం గట్టి పోటీని ఇవ్వలేక పోయాయి. కానీ స్థానిక ఎన్నికల్లో లోకల్ లీడర్స్ వ్యక్తిగతాన్ని బట్టి గెలుపు ఓటములు ఖరారు అవుతాయి. కుర్మపల్లి గ్రామంలో ఆదే జరిగింది. అయితే 2019 సంవత్సరం స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరుపునుండి మొదటి సారిగా ఎగిరిశెట్టి అనిత ఎంపీటీసీగా నామినేషన్ వేసింది. ఇక్కడ ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీకి సంబంధించి వ్యక్తి కావడంతో గట్టి పోటే ఎదురైంది. నామినేషన్ వేసిన నాటినుండి ఎన్నికలు జరిగేవరకు బీజేపీ ముఖ్య నాయకులతో పాటు సాయిరెడ్డి గూడెం,కుర్మపల్లి గ్రామస్తుల సపోర్ట్ దండిగా ఉండటంతో ఎంపీటీసీగా అనిత విజయం సాధించింది. ఎంపీటీసీ గా గెలుపొంది నాటినుండి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం,, గ్రామంలో ఉన్న సమస్యలు పరిస్కారం చేస్తూ నిత్యం ప్రజలతో మమేకమై ఉండేది. కరోనా సమయంలో ప్రజలకు ఎనలేని సేవ చేస్తూ మండలంలోని పోలీస్ సిబ్బందికి,జర్నలిస్ట్ లకు తగిన సహాయ సహకారాలు అందచేస్తూ ప్రజలా మన్ననాలు పొందింది. నాటి

ఆధాకర పార్టీ చేస్తున్నా అరాచకాలకు సృష్టిస్తూ గ్రామ సమీపంలో ఉన్న ఇసుక అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటే అడ్డుకోవడం జరిగింది. ఇలా గ్రామంలో అనేక సమస్యలపై పోరాడుతు గ్రామ అభివృద్ధికి ఈ మహిళా నాయకురాలు తొడపడింది. ఇది ఇలా ఉంటే జిల్లా ఎంపీటీసీల ఫోరం కార్యదర్శిగా ఎన్నుకోవడంతో ఎంపీటీసీల సమస్యలపై గత ప్రభుత్వంతో పోరాటం చేసి సమస్యలు పరిస్కారం అయ్యో దిశగా అడుగులు వేసింది. ఇలా బీజేపీ పార్టీ నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలో పాల్గొని నేడు రాష్టస్తాయి నాయకురాలిగా ఎగిరిశెట్టి అని ఎదగడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే బీజేపీ పార్టీ నుండి మహిళా నాయకురాలిగా చింతపల్లి మండలంలోని గుర్తింపు పొందిన నాయకురాలిగా ఎదిగింది. దీనికి తోడు పార్టీ అధిష్టానం అదండదండలు మెండుగా ఉండటంతో పార్టీలో బలమైన నాయకురాలిగా అడుగులు వేస్తుంది. అయితే బీజేపీ పార్టీ అధిష్టానం అదేసిస్తే తను మండలంలోని జడ్పీటీసీగా పోటీ చేసి విజయం సాధిస్తా అని ధీమా వ్యక్తం చేస్తున్నారు ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం.





# శేషలేటి వాగుపై ఫీడర్ ఛానల్ నిర్మించాలి

**నాంపల్లి,సెప్టెంబర్,09(ప్రజాజ్యోతి):**




మండలంలోని శేషలేటి వాగు కప్పలమ్మ చెరువు పై పీడర్ ఛానల్ నిర్మించి నాంపల్లి, పెద్దాపురం చెరువులు నింపితే వేయిల ఎకరాలు వ్యవసాయం సాగులోకి వస్తుందని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు.ఆయన సిపిఎం బృందంతో మంగళవారం చెరువులను పరిశీలించారు. ప్రతి సంవత్సరం చెరువు నీరు వృధాగా సముద్రం పాలవుతున్నావని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫీడర్ ఛానల్ నిర్మిస్తే ఇక్కడ వేల ఎకరాలు సాగులో కొచ్చి వ్యవసాయం పెరుగుతుందని, 20 గ్రామాలకు లబ్ధి చేకూరుస్తుందని గ్రౌండ్ వాటర్ పెరిగి బోర్లు పోస్తాయన్నారు. 20 సంవత్సరాలు నుండి పీడరీ ఛానల్ నిర్మించి చెరువులు నింపాలని పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలు తీస్తా ఉంటే కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం చెక్ డ్యామ్ ని ఆక్రమిస్తూ అడ్డుపడుతున్నారు. రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. వాళ్లపై కఠిన చర్యలు తీసుకొని పనులు ప్రారంభించాలని లేని యెడల సిపిఐఎం పార్టీ ఆందోళనకు దిగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాంపల్లి మండల కమిటీ సభ్యులు వాస్పాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, వెంకటయ్య, నరేష్, వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలి ..ఐలూ డిమాండ్



**ఆలేరు కోర్టు భవనం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు**

**అలేరు, సెప్టెంబర్09(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) డిమాండ్ చేసింది. సోమవారం ఆలేరు కోర్టు ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సీసి శ్రీనివాసులు మాట్లాడుతూ నల్గొండ జిల్లా వడ్డేపల్లి వెంకటయ్య, జహీర్‌లపై ఇటీవల దాడులు జరగడం చాలా దురదృష్టకరం. రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు పరిపాటిగా మారుతున్నా ప్రభుత్వం నిమ్మకు నేర్పినట్టుగా వ్యవహరిస్తుందని, రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. ఈ నిరసనలో నెల్లూరు జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్, కె.వి. ప్రసాద్, సీస శ్రీనివాస్, గ్యార పోశెట్టి, తోటకూర రాజు, తుంగ హరికృష్ణ, మురళీకృష్ణ,హైకోర్టు అడ్వకేట్ బద్దం నరసింహారెడ్డి, తోటకూరి రాజు, గ్యార పోశెట్టి, సిద్ధులు, తుంగ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుపై నిత్యం పారుతున్న మురికి నీరు పట్టించుకోని అధికారులు

**అనంతగిరి, సెప్టెంబర్ 09 ప్రజాజ్యోతి:**

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో గల 3,4వ వార్డుల్లో కొన్ని నెలలుగా డ్రైనేజీ నీళ్లు సిసి రోడ్డుపై ప్రవహిస్తూ రోడ్డు అంతా పాకురు పట్టి ప్రమాదకరంగా మారిందని స్థానికులు,చిన్నపిల్లలు,వృద్ధులు, వాహనదారులు రోడ్డుపై జారిపడి ప్రమాదాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు స్థానికులు కార్యదర్శి నరేష్ కు రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీటిని, డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు.వర్షాకాలం చిన్నపాటి పంట కాలవను తలపిస్తుందని తద్వారా రాకపోకలకు ఇబ్బంది ఏర్పడడమే కాకుండా మురుగునీరు రోడ్డుపై పారడంతో



ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వారు. వార్డుల్లో స్థానికులకు ఈ మురికి దుర్వాసనతో ప్రతి ఇంటిలో జ్వరాల బారిన పడ్డారని ఇట్టి విషయంపై స్థానిక కార్యదర్శికి అనేకమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆరోపించారు. కొందరు మిషన్ భగీరథ తోపాటు గ్రామపంచాయతీ నీటిని నల్లాలను కట్టివేయకుండా రోడ్డుపైకి వదల తో పాటు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఈ సమస్య తలెత్తుతున్నప్పటికీ పరిష్కరించడంలో గ్రామపంచాయతీ వారి విఫలమయ్యారని దీని ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు అన్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు ఈ విషయంపై చొరవ చూపి తక్షణమే సమస్యకు పరిష్కారాన్ని చూపించాలని వారు కోరుతున్నారు.



# తెలంగాణ మోడల్ స్కూల్ లో ఘనంగా కాళోజి జయంతి ఉత్సవాలు



**గుండాల సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాల తెలంగాణ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మోడల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కంబాలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజి నారాయణరావు తెలంగాణ భాష సంస్కృతులకు ప్రతీక, ఆయన అడుగుజాడల్లో నడిచి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు,కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పృథ్వీ జోగు సోమయ్య,బైబిజాన్ తెలుగు భాష ఉపాధ్యాయులు మహేశ్వరీ మహేష్ కవిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా కాలోజీ జయంతి ఉత్సవాలు




**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి )**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాకవి కాలోజీ నారాయణ రావు జయంత్ ఉత్సవాల తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమేష్ కుమార్ మాట్లాడుతూ... ప్రజా కవి కాలోజి నారాయణరావు తెలుగు భాష సంస్కృతులకు ప్రతీక, ఆయన అడుగుజాడల్లో నడిచి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. కాలోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సుధాకర్, సూపరిడెంట్ రజిత, ఇతర ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మాండలికానికి నిలువెత్తు నిదర్శనం కాళోజి

నాంపల్లి, సెప్టెంబర్,09(ప్రజా జ్యోతి):తెలంగాణ మండలికానికి నిలువెత్తు నిదర్శనం కాళోజి అని ముష్టిపల్లి హైస్కూల్ భాష ఉపాధ్యాయులు దామోదరచారి అన్నారు. మంగళవారం మండలంలోని ముష్టిపల్లి పాఠశాల ఆవరణలో కాళోజి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి ప్రజా సమస్యలే ఇతి వృత్తంగా కవిత్వం రాసిన సామాజిక స్పృహ కలిగిన రాజకీయ చైతన్య శీలి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు బాసాని, వీరయ్య, కృపాచారి, విష్ణు నారాయణ, రికార్డ్ అసిస్టెంట్, నాగేంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# భువనగిరి లో ఘనంగా ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం



**భువనగిరి,సెప్టెంబర్ 9**

(ప్రజాజ్యోతి)ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం, సందర్భంగా భువనగిరి పట్టణం లోని ఫిజియోథెరపీ,డాక్టర్ లందరూకేక్,కట్ చేసి ఘనంగా ఫిజియో థెరపీ డేను జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ డాక్టర్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,లింగ కిరణ్,మరియు షాహెద్ అలీ మాట్లాడుతూ నిత్యం రోగులకు,మందుల ద్వారా కాకుండా ఫిజియో థెరపీ ద్వారా జబ్బులను నయం చేయడం ద్వారా శరీరానికి, ఎలాంటి నష్టం జరుగదన్న ఉద్దేశ్యంతో ఫిజియోథెరపీని ప్రోత్సహించడంకోసం ప్రపంచ ఫిజియో థెరపీ కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరిగింద ని అన్నారు.అదే విధంగా మాటలు రాని వారికి కూడా స్పీచ్ తెరఫి,ద్వారా మాటలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని మరియు, పెద్ద పెద్ద ఆసుపత్రి లో నయం కాని వ్యాధులను ఫిజియో తెరపీ ద్వారా నయం చేస్తామని అన్నారు.అదే విధంగా ఆక్సిడెంట్ లో రోగి కి దెబ్బలు తాకి దీర్ఘ కాలం గా నయం కాకున్నా వాటిని కూడ తమ చికిత్స ద్వారా నయం చేస్తామని తెలిపారు.అలాగే రోగి బొక్కలు పక్కకు జరిగిన లేదా నడుము,నొప్పి కాళ్ళ నొప్పి,వెన్నెముక నొప్పి ఇలా అన్ని రకాల నొప్పులకు రోగాలకు ఎటువంటి మందులు లేకుండా, లేటెస్ట్ టెక్నాలజీ తో,కేవలం,ఫిజియో తెరపీ ద్వారా నయం చేస్తామని తెలిపారు.మహిళల కొరకు ఆసుపత్రి లో ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయని అతి తక్కువ ఖర్చుతో ఖరీదైనా వైద్యాన్ని అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్లు,గణేష్,రఫీ,రాం చందర్ రావు,నరేష్,ఉష,దీపిక,స్రవంతి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు సకాలంలో యూరియాను అందించాలి

బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న షాపులపై చర్యలు తీసుకోవాలి
సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి

అనంతగిరి, సెప్టెంబర్ 09 ప్రజాజ్యోతి:
రైతులకు యూరియాను సహకార సంఘాల ద్వారా సకాలంలో అందించాలని, బ్లాక్ మార్కెట్లో యురియాను ఎక్కువ ధరకు అమ్ముతున్న షాపులపై తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో మండల సిపిఐ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాడుతుందన్నారు. గత కొన్ని రోజులుగా రైతులు యురియా కోసం హరిగోసపడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. రైతుల పక్షాన సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. అదేవిధంగాడిసెంబర్ 26 సిపిఐ ఆవిర్భావ వేడుకలు ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సెప్టెంబర్ 17 వారోత్సవాలలో భాగంగా 16వ తేదీ నాడు అనంతగిరి మండలంలో కార్యక్రమం నిర్వహించాలని 16వ తేదీ మధ్యాహ్నం సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ కోదాడలో జరుగునున్నదని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కోటేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎరసాని రవి, నాగబద్రం, డేగ వీరన్న, బత్తిని వీరబాబు, షేక్ మీరాబి , పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు




# నేటి నుండి 17వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

## -కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):**

ఈనెల10 నుంచి17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారో త్సవాలు నిర్వహించను న్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పట్టణ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1969 లో జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఆనాడు భూస్వామ్యులకు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం జరిగిందని అందులో అన్ని కులాల వారుపాలుపంచుకున్నారన్నారు. కానీ కొన్ని పార్టీలు దానికి మతం రంగు పూసి చిత్రీకరిస్తున్నారని వాస్తవానికి వారోత్సవాలు చేసుకునే వారసత్వం ఎర్రజెండాకు మాత్రమే ఉందన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఊరు వాడలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించాలని కోరారు. ఈనెల 11నమిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో అమరవీరుల కుటుంబాలను సన్మానించనున్నట్లు తెలిపారు. దీనికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రంహాజరవుతున్నట్లు తెలిపారు. ఈనెల 17న నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభకు పొలిట్ బ్యూరో సభ్యురాలు



బృందాకరత్ హాజరవుతున్నట్టు చెప్పారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున హాజరై వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గ్రామాలలో వాడలలో ఇంటింటికి సిపిఎం అనే పేరుతో అధ్యయన యాత్రలు చేపడుతున్నామని అందులో వచ్చిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం అధికారులపై ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేనున్నట్లు తెలిపారు. కార్యకర్తలు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యుడు మూడవత్ రవి నాయక్, అయూబ్, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శిలు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి,బావాండ్ల పాండు,లక్ష్మీనారాయణ సత్యనారాయణ రావు, గోవర్ధన, ఊర్మిళ, అరుణ కరిమున్నీసా, కోడిరెక్క మల్లయ్య, రామచంద్ర, ఏసు, రామారావు, పల్లా బిక్షం, కుంచం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంతలో వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దు

## ఏఎంసీ చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్

**కోదాడ టౌన్,సెప్టెంబర్ 9 ( ప్రజా జ్యోతి):**

శనివారం ఆదివారం జరిగే కోదాడ సంతలో వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ సంబంధిత అధికారులకు సిబ్బందికి సూచించారు. సోమవారం యాడ్ క్లీనింగ్ పశువులకు తాగునీరు తోపాటు వ్యాపారస్తులకు కొనుగోలు అమ్మకాలు సజావుగా జరిగే విధంగా చూడాలన్నారు. కొంతమంది వ్యక్తులు రాత్రి వేళలో





సంతలోకి గోడ పై నుండి పందులను వదిలిపెడుతున్నారని అది మంచి పద్ధతి కాదన్నారు. వ్యాపారస్తులు నేరుగా సంతలోనే వ్యాపారాలు చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు సంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కొంతమంది వ్యాపారస్తులు సంతకు వచ్చే పశువుల వాహనాలను అక్కడక్కడ నేషనల్ హైవే పైన మార్గ మధ్యలో కొనుగోలు చేసి సంత కు ఆదాయం రాకుండా చేస్తున్నారన్నారు. పశువులను అడిగిన రేటుకు ఇవ్వలేదని లేదా వారికి అమ్మలేదని కావాలనే కొంతమంది సంతలో కొనుగోలు చేసుకుని రసీదులు తీసుకొని సుదూర ప్రాంతాలకు చుట్టుపక్కల గ్రామాలకు వెళ్తున్న పశువుల వాహనాలను బజరంగ్దళ్ సంబంధించిన వ్యక్తులకు పోలీసులకు సమాచారమిచ్చి వాహనాలు పట్టిస్తున్నారాని లక్షల రూపాయలు పెట్టి ఎక్కడెక్కడో సుదూర ప్రాంతాల నుంచి అమ్మకాలు కొనుగోలు చేస్తున్న వ్యాపారస్తుల జీవనోపాధి మీద దెబ్బతీస్తున్నారు అన్నారు. వ్యాపారస్తుల సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మా రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సలహాలు సూచనలు సహకారంతో సంత అభివృద్ధికి పాలకవర్గం అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.



# ఘనంగా సీతారాం ఏచూరి వర్ధంతి

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వాస్తవాలు -వక్రీకరణ పై సెమినార్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 09,( ప్రజాజ్యోతి ):

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య మిర్యాలగూడ డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ మాజీ అఖిలభారత అధ్యక్షుడు సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వాస్తవాలు -వక్రీకరణలు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ లో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్, డివైఎఫ్ఐ జిల్లాఅధ్యక్షులు మూడవత్ రవి నాయక్ లు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సాయిధ రైతాంగ పోరాటంలో ఎంతోమంది ఎస్సీ, ఎస్టీ బీసీ ,ఓసి ప్రజలు వారితోపాటు కమ్యూనిస్టు పార్టీ ఆంధ్ర మహాసభ పేరుతో కమ్యూనిస్టు నాయకత్వంలో పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచి 4వేల గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు, 4500 మంది ప్రాణాలు కోల్పోయి నైజామునకు వ్యతిరేకంగా వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటం చేసి విజయం సాధించి ఎంతోమంది అమరవీరులు అయ్యారన్నారు. విద్యార్థులు,యువకులను పక్కదారి పట్టించేందుకు దేశ స్వతంత్ర ఉద్యమంలో గాని తెలంగాణ సాయుధరైతాంగ పోరాటంలో గాని గల్లి స్థాయిలో కూడా పాల్గొనని త్యాగాలు పోరాటాలు చేయని బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు ఢిల్లీ స్థాయిలో ప్రచారాలు చేసుకుంటున్నాయని విమర్శించారు.రజాకారు సినిమాల పేరుతో సమాజాన్ని పక్కదారి పట్టించడం కోసం డిజిటల్ ఇండియాలో భాగంగా బిజెపి,ఆర్ఎస్ఎస్ సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులతో సమాజాన్ని పక్కదారి పట్టిస్తున్న తరుణంలో నేటి విద్యార్థులు యువకులు నాటి పోరాట యోధుల వారసత్వాన్ని కొనసాగించడం కోసం అన్ని విద్యాసంస్థలలో సెప్టెంబర్ 9 నుండి 17 తారీకు వరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాలు వాస్తవాలు వక్రీకరణలో అనే పేరుతో ప్రతి ఒక్క విద్యార్థిలోకానికి తెలియజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్, కుర్ర సైదా నాయక్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, టీ వై ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను,రవి,ధీరావత్ వీరన్న నాయక్,మోహన్ బన్నీ శంకర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ డిజాస్టర్ లో ఎంపిక అభినందనీయం



హాలియా,సెప్టెంబర్9(ప్రజా జ్యోతి) :

భారత ప్రధాని నేతృత్వంలోని నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ భారతదేశంలో విపత్తు నిర్వహణకు అత్యున్నత సంస్థ. ( %చీణవీూ%) ఆధ్వర్యంలో కర్ణాటక లో నిర్వహించిన యువ ఆపదమిత్ర ట్రెనింగ్ ఆఫ్ ట్రెనర్ కు మండలంలోని ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన కందుల శివకుమార్ ఎంపిక కావడం అభినందనీయం.మంగళవారం తన చిన్ననాటి మిత్రులు శ్రేయోభిలాషులు స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా పలువురు ఇంటికి విచ్చేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు.తమ మిత్రుడు ఎంపిక కావడం గర్వకారణమని కొనియాడారు.కార్యక్రమంలో రావులపాటి రవిశంకర్,బొంగరాల యేసు రాజు షేక్ ఖదీర్,షేక్ అబ్దుల్ బీన్ సోహైల్,ఎడవల్లి అనిల్,రాజు, అంజన్ కుమార్,సూర్యచంద్ర తదితరులు ఉన్నారు.

# గురుకుల పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి

మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో మంగళవారం ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు నిర్వహించారు,ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్ ప్రజా కవి కాళోజీ నారాయణ రావు, చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో వారితోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నారు,ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ ఆశలు,ఆశయాలకు తగినట్లుగా తెలంగాణ భాషను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలుగు భాష గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత తెలుగు భాష ఉపాధ్యాయులపై ఉందని,తెలుగు భాష పరిరక్షణ సారథులు భాషోపాధ్యాయు

లేనని అన్నారు.ఆ తరువాత తెలంగాణ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల అసెంబ్లీ కార్యక్రమాలను మొదటినుండి చివరివరకు పూర్తిగా తెలుగులోనే సంభాషించారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ సతీష్,పాఠశాల ఉపాధ్యాయులు,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మునగాల సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):-



మునగాల మండల కేంద్రంలోని ఎస్సీ గర్ల్స్ మరియు ఎస్సీ బాయ్స్ వసతి గృహాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రవీందర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాసరావు, హెల్త్ సూపర్వైజర్ సురేష్, హెల్త్ అసిస్టెంట్ నాగలక్ష్మి మరియు ఆశా లు పాల్గొన్నారు.

# పీజీ ఎంట్రన్స్ -లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన జాగృతి డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులు

భువనగిరి,సెప్టెంబర్ 9

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని స్థానిక,జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల,విద్యార్థులు పీజీ ఎంట్రెన్స్, ఫలితాలలో,రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సింగంబోయిన మల్లేశం,విద్యార్థులను అభినందించి శాలువాతో సత్కరించి మెమంటోలను అందజేశారు. అనంతరం విద్యార్థుల వివరాలను వెల్లడించారు.కే మనీషా హెచ్ టి నెం 510802 80230), ఎం కాం ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 26 ర్యాంక్,మరియునారముల సౌమ్య,62095 770177,అదే విధంగా కెమిస్ట్రీ విభాగంలో 197 ర్యాంక్ సాధించారు.ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్ రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ సిహెచ్ నవీన్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



# కాళోజి జయంతి వేడుకలు: జూనియర్ అసిస్టెంట్లకు వీడ్కోలు సభ



ఆలేరు, సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి): ప్రముఖ కవి శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి పురస్కరించుకుని మంగళవారం ఆలేరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కాళేజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆలేరు పురపాలక సంఘంలో జూనియర్ అసిస్టెంట్లుగా ( విఆర్ఓ, వీఆర్ఏ) విధులు నిర్వహించిన ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వం గ్రామపాలన అధికారులుగా ( జిపిఓ) ఎంపిక కావడంతో వారికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ గారు నూతనంగా ఎంపికైన గ్రామపాలన అధికారులను సన్మానించి, భవిష్యత్ బాధ్యతలు సమర్థంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి. శ్రీనివాస్తో పాటు కార్యాలయ సిబ్బంది, నూతనంగా ఎంపికైన %ూూ%లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ

మునగాల సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి):-

మునగాల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కామాటీగా పనిచేస్తున్న హరిజనవాడ కాలనీకి చెందిన అన్నపాక వెంకటరత్నం కొద్ది కాలం క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో ఆ నిరుపేద కుటుంబానికి మునగాల మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త చింతకాయల నాగరాజు 25 కేజీల బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.శ్రీను ,వెంకటేష్, వేణు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రీ ప్రైమరీతో చిన్నారులకు బాల్యం దూరం చేయరాదు

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి)



తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ప్రీ ప్రైమర్ స్కూల్ విధానముతో చిన్నారులకు బాల్యం దూరం చేయరాదని సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. మంగళవారం రోజున ప్రీ ప్రైమర్ స్కూలు నడిపించాలని ఇచ్చిన సర్క్యులర్ను రద్దు చేయాలని కోరుతూ భూదాన్ పోచంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో అంగన్వాడీ ఉద్యోగులతో కలిసి సిఐటియూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్న పిల్లలకు ఐదు సంవత్సరాల వరకు పౌష్టికాహారం చిన్న పిల్లలకు అందిస్తూ వారికి ఆట పాటలతో పాటు ఎలాంటి ఒత్తిడి లేకుండా పెంచాలని అన్నారు. కానీ నేడు మానసికంగా ఒత్తిడికి గురయ్యే విధంగా ప్రీ ప్రైమరీ స్కూళ్లను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు జంగమ్మ వసంత, పారిజాత, ప్రమీల, మంగ, ఉమ,జయలక్ష్మీ, శివరని, సువర్ణ, అరుణ, పద్మ, పుష్ప, శోభ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మార్క్సిస్ట్ మావో 49వ వర్ధంతి - సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ




భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి)

కామ్రేడ్ మావో 49వ వర్ధంతి పురస్కరించుకుని భూదాన్ పోచంపల్లి మండలంలోని దంతూరు గ్రామంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మావో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ నాయకులు పగడాల శివ మాట్లాడుతూ చైనాలో నూతన ప్రజాస్వామిక పంథాలో విప్లవాన్ని సాధించిన మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు కామ్రేడ్ మావో జెడాంగ్ బాటలో భారతదేశంలో సమసమాజ స్థాపనకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. లాంగ్ మార్చ్ ద్వారా 20 సంవత్సరాలలో 1949 లోనే చైనాలో విప్లవాన్ని సాధించారని వివరించారు. భారతదేశంలో కూడా ఈ తరహా నూతన ప్రజాస్వామిక విప్లవం సాధించేందుకు విప్లవ పార్టీలు ఒక్కటై పోరాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, పాక లింగస్వామి, పగడాల సతీష్, పందుల సత్తయ్య, ఉడతలు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజగోపాల స్వామి ప్రాంగణంలో నూతన బోర్ ఏర్పాటు



భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి)

మండలంలోని ఇంద్రియాలలో శ్రీ రాజగోపాల స్వామి దేవాలయ ప్రాంగణంలో నీటి సౌకర్యార్థం గ్రామ వాస్తవ్యులు బందారపు రాజశేఖర్ గౌడ్ సౌజన్యంతో నూతన బోర్ వేసి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతల రామకృష్ణ ఉపాధ్యక్షుడు పావిరాల దయాకర్ ప్రధాన కార్యదర్శి ఉడుతల వాసుదేవా ధర్మకర్త గడ్డం శెట్టి గ్రామ పెద్దలు పబ్బు యాదయ్య, బీమాగోని నర్సింహా, పావిరాల మహేందర్, ఎర్ర లక్ష్మణ్, ఎర్ర మహేందర్, బోయిని లింగం, పెద్దిరెడ్డి యాదగిరి, గంగపురం లచ్చయ్య, మొగిలిపాక పోషయ్య, గునుగుంట్ల రఘు, ఎర్ర శంకరయ్య, గునుగుంట్ల వెంకటయ్య, గంగపురం మహేందర్ పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక మానసిక వికాసంతో పాటు క్రమశిక్షణ పెంపొందిస్తాయి..!

**- మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు**

**అవంతిపురం గురుకులంలో నియోజకవర్గస్థాయి పాఠశాల క్రీడోత్సవాలు ప్రారంభం**

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 09,( ప్రజాజ్యోతి ):

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని, క్రీడల వలన మానసిక,శారీరక వికాసంతో పాటు, క్రమశిక్షణ అలవడుతుందని మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం లోని గురుకులంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలను డిఎస్పి రాజశేఖర్ రాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితాలలో క్రీడలు భాగం కావాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని వాటిని



అధిగమించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు. ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ దగ్గుబాటి విమల మాట్లాడుతూ జిల్లాలోని మొట్టమొదటి నియోజకవర్గ స్థాయి క్రీడలు మిర్యాలగూడ లో నిర్వహిస్తున్నందుకు వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. ఎంఈఓ రావూరి బాలు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్కు విచ్చేసిన ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో మంచి ఆటను ప్రదర్శించాలని కోరారు. ఎస్ జి ఎఫ్ మిర్యాలగూడ కన్వీనర్ శోభారాణి మాట్లాడుతూ టోర్నమెంట్ నిర్వహణకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, క్రీడల నిర్వహణ కోసం గ్రౌండ్ ఇచ్చి సహకరించిన ప్రిన్సిపాల్ జాను నాయక్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ తహసిల్దార్ సురేష్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఆళ్లగడప మాజీ సర్పంచ్ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటరెడ్డి, సురేందర్ రెడ్డి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు పి సైదులు, కే మనోహరి, కే వెంకటయ్య ఎండి షాహిద్, ఏ యుగంధర్ రెడ్డి, అరుణమ్మ ఇందిరా సావిత్రి నాగలక్ష్మి అనిల్ జోజి తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు మండల కల్లుగీత కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఆలేరు, సెప్టెంబర్09(ప్రజా జ్యోతి): ఆలేరు మండల కేంద్రంలోనీ కల్లుగీత కార్మిక సంఘం ఆలేరు పదవ మండల మహాసభ లో పాల్గొన్న సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు మాట్లాడుతూ పలుగీత కార్మికులు వృత్తిలో అనేక సమస్యలతో సతమతమవుత న్నారని వారిని సంఘటితం చేసి చైతన్యపరిచే వారి సమస్యలపై ఉద్యమాలు నిర్మించాల్సిన బాధ్యత నూతనంగా మండల మహాసభలో ఎన్నికైన కమిటీకి ఉన్నదని, పదవులు అనేవి బాధ్యత తప్ప అలంకరణ కాదని బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి మండలంలో కల్లుగీత కార్మిక సంఘం ప్రతిష్టను పెంచి,గీత కార్మికుల సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాల్సిన బాధ్యత నూతన కమిటీకి ఉందని, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఉద్యమ అభినంద నలు తెలుపుతూ ప్రకటించారు.

# రైతులకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

కోదాడ టౌన్,సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):

కేంద్రం నుండి యూరియా తెప్పించడంలో బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలు పూర్తిగా విఫలం చెందారని తెలంగాణ రైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోల్లు ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయములో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి ని తమ్మర గ్రామానికి చెందిన 20 మంది రైతులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ పొలాలు పొట్టకు వస్తున్న సమయంలో యూరియా కొరత ఏర్పడటంతో పంట దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతారని అలా జరగకుండా రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాని అందించాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపీలు ఉండి కూడా రైతు కష్టాలను తీర్చడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. ఇకనైనా రైతులు ఇబ్బంది పడకుండా తక్షణమే యూరియాను అందించాలని లేనిపక్షంలో రెండు మూడు రోజులలో రైతులతో భారీగా ధర్నాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రచార మాధ్యమాలలో యూరియా కొరత లేదని చెప్తున్నా వ్యవసాయ శాఖ వారు మాత్రం రైతులకు యూరియా అందించడంలో విఫలం చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాతంగి ప్రసాద్,నరేష్,గోపాల్, చంటి, ఏసుపాదం,జయ సూర్య, కనగాల పూర్ణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ భాస్కర్ కుటుంబానికి యువనేత 50వేల ఆర్థిక చేయూత





## అన్ని విధాల అండగా ఆదుకుంటామని భరోసా

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 09,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ చెందిన సీనియర్ జర్నలిస్ట్ టీవీ5 రిపోర్టర్ దండ భాస్కర్ కుటుంబానికి మంగళవారం బిఆర్ఎస్ యువనేత, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు తనయుడు నల్లమోతు సిద్ధార్థ 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశాడు. ఇటీవల జర్నలిస్ట్ భాస్కర్ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందగా మంగళవారం ఈదులగూడెంలోని వారి స్వగృహంలో చిన్న కర్మ కార్యక్రమాలు నిర్వహించారు. అక్కడికి చేరుకున్న సిద్ధార్థ భాస్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. భాస్కర్ ఇద్దరి కూతుళ్లకు భవిష్యత్తులో పై చదువులు, ఉపాధి కల్పనలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లు పల్నాటి జానకి రెడ్డి, పశ్య శ్రీనివాస్ రెడ్డి, మన్నెం శ్రీనివాస్ రెడ్డి, రెడబోతు సంతోష్ రెడ్డి, ఎండి షోయబ్, తిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఫ్రెంట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# కాళోజీ చిత్రపటానికి నివాళు లార్పిస్తున్న ఎంపీడీఓ



ఆలేరు సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాళోజి నారాయణరావు 111 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్, ఏపీవో,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పైళ్ళ శివ పుట్టినరోజు వేడుకలు



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి ):**

మండల పరిధిలోని చౌటబావి గ్రామం వాస్తవ్యులు పైళ్ళ లింగారెడ్డి మాదవి కుమారుడు పైళ్ళ శివరెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు నిస్సహాయులకు బాటసారులకు బిక్షాటన చేసేవారికి 100మందికి అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు.పైళ్ళ లింగారెడ్డి మాట్లాడుతూ.. మొదటిసారి ఇక్కడ అన్నదానం చేపియడం ఇంతమంది నిరుపేలను చూస్తుంటే బాధగా ఉన్నదనిమరియు నా కొడుకు పుట్టినరోజు ఇంతమంది ఆకలితీర్చటం చాలా సంతోషకరమన్నారు.ఇకపై నా ముఖ్యమైన రోజులను ఇంతమంది నిరుపేదల మధ్య జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక శ్రీధర్,గార్థస్సు వెంకటేశ్వర్లు,కళ్లెం సత్తి రెడ్డి, సోమ సుధాకర్ రెడ్డి సోమా ప్రతాప్ రెడ్డి, సోమా బుచ్చి రెడ్డి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి సోమా రామిరెడ్డి, సోమా మనోహర్ రెడ్డి(చింటూ) పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ తెలుగు భాషా దినోత్సవం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)
పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో తెలంగాణ తెలుగు భాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి. పాఠశాలలో ఉన్న తెలుగు ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు, డీన్ ప్రేమ్ సాగర్, శ్రీనివాసరెడ్డి, నాగ కన్య సంధ్య, తెలుగు ఉపాధ్యాయులు బి విజయకుమార్, రమాదేవి, రమణ, మౌనిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా కాళోజీ జయంతి



మిర్యాలగూడ, సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తాహాసిల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ చివరి వరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన కవిత్వంతో ప్రజలను చైతన్యవంతం చేసిన గొప్ప కవి కాళోజి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాసిల్దార్ రజనీకాంత్, ఆర్ ఐ కృష్ణ, సీనియర్ అసిస్టెంట్ మతీన్, మృదుల, అనిత, పలు గ్రామాల జిపిఓ లు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో కాళోజీ జయంతి

ఆలేరు సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి, తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించిన ప్రజాకవి కాళోజీనారాయణరావు జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు తహశీల్దార్ ఆంజనేయులు,డిప్యూటీ తహసీల్దార్ అశోక్, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసా, ఆర్ఐలు పూర్ణచందర్రావు, తదితరులు ఉన్నారు

# శివారెడ్డి గూడెంలో సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి)**



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ సహకారంతో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ 60,000 చెక్కును మండలంలోని శివారెడ్డి గూడెం గ్రామంలోని బాధితులు వారాల కొండల్ రెడ్డికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉప్పునూతల మాధవి వెంకటేష్ యాదవ్ మండల నాయకులు చిలకల సంతోష్ యాదవ్, సరసాని వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా వాడకం పై అవగాహన పెంచుకోవాలి

**సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం సరిత**

**హాలియా,సెప్టెంబర్9(ప్రజా జ్యోతి) :**

నానో యూరియా వాడకం పై డీలర్లు అవగాహన పెంచుకొని రైతులకు అవగాహన కల్పించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.సరిత అన్నారు.మంగళవారం హాలియా పట్టణంలోని ఫర్టిలైజర్ షాప్ డీలర్లకు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 500 ఎంఎల్ నానో యూరియా బాటిల్ ఒక 45 కిలోల యూరియా బస్తాకి సమానమని పని చేసే సామర్థ్యం కూడా నానో యూరియా కు ఎక్కువ గా ఉంటుందని పేర్కొన్నారు.దీనిని చాలా సులువుగా పిచికారి చేసుకోవచ్చని తెలిపారు.దీనిని వాడటం వలన పలు ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు.అధికంగా నత్రజని అందిస్తూ పంట దిగుబడిని పెంచుతుందని చెప్పారు.వరి పంట నాటువేసిన 20 రోజుల తర్వాత ఎకరాకు 500 ఎంఎల్ నానో యూరియా పిచికారి చేసుకోవాలని మరల 45 నుండి 50 రోజుల



తర్వాత ఒకసారి 500 ఎంఎల్ పిచికారి చేసుకోవాలని సూచించారు.నానో యూరియా వాడకంపై శ్రద్ధ చూపేలా అవగాహన పెంచాలని డీలర్లకు సూచించారు. నానో యూరియా మండలంలోని ఎరువుల దుకాణాల్లో అందుబాటులో ఉన్నదని తెలిపారు.కార్యక్రమంలో ఏవో మునికృష్ణ,డీలర్లు,రైతులు ఉన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటం చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాదులు: ఎంఏ ఇక్బాల్



**ఆలేరు, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి):**

తెలంగాణ సాయుధ పోరాటంలో కులమతాలకు అతీతంగా ప్రజలు నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాడారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ ఇక్బాల్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరుగుతున్న తెలంగాణ సాయుధ పోరాటం విజయాలు, వాస్తవాలు, వక్రీకరణలు సదస్సుకు ఆలేరులోనుండి బయలుదేరే ముందు ఆయన మాట్లాడారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ హిందూ, ముస్లిం సమస్యగా వక్రీకరించడం సిగ్గుచేటు అని అన్నారు. 1948లో ఆలేరు రైల్వే గేటు వద్ద కొలనుపాక రోడ్డులో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో జరిగిన ప్రదర్శనపై నిజాం సైన్యం విచక్షణారహితంగా కాల్పులు జరిపిన ఘటనను గుర్తు చేశారు. ఆ కాల్పుల్లో పూసలోజు వీరయ్య, రోడ్ల పుల్లయ్య, ఎలగందుల లక్ష్మీనారాయణ, బిర్రు నారాయణ, చిన్నం సాయిలు వీరమరణం పొందారని, మాజీ ఎమ్మెల్యే ఏసి నరసింహారెడ్డి కాల్పుల్లో గాయపడ్డారని తెలిపారు. ఈ సదస్సుకు మొరిగాడి రమేష్, గనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజ్, కాసు నరేష్, ఘనగాని రాజు, బర్ల సిద్ధులు, వడ్డేమని విప్లవ్, కూరెళ్ళ రవి, ఎర్ర రాజు, ఎండి అమీర్, చెక్క పరశురాములు, మద్దెల నాగరాజు, సన్నీ తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా కాళోజీ నారాయణ జయంతి



**వలిగొండ సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

తెలంగాణ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా కవి,కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్య పరిష్కరించాలి: పివైఎల్




**ఆలేరు, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి):**

నిరుద్యోగ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి అన్నారు. మంగళవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు మారుజొడు సిద్దేశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బేజాడి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమైందని, సీజనల్ వ్యాధులు విస్తరించినా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలమైందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం లోపించి మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు విజృంభిస్తున్నాయని అన్నారు. మద్యం, మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, నాయకులు ఎలగందుల సిద్ధులు, వడ్లకొండ నాగరాజు, చెకిలం కుమారస్వామి, ఆకుల కృష్ణ, చెకిలం పాల్గొన్నారు.

# దున్నపోతుల గండి లిఫ్ట్, మేజర్ కాలవల మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలి...!

## మంత్రిని కోరిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ నియోజకవర్గం లో వేలాది ఎకరాలను సాగులోకి తీసుకువచ్చే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న దున్నపోతులగండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). మంగళవారం హైదరాబాదులోని



జలసౌదా లో మంత్రిఉత్తమ్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు,ఇరిగేషన్ శాఖ అధికారులతో నిర్వహిం చిన సమీక్ష సమావేశం లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా శాసనసభ్యులు, ఎమ్మెల్సీ లు అధికారులతో కలిసి ఎమ్మెల్యే బి ఎల్ అర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడవిదేవులపల్లి మండలంలో నిర్మిస్తున్న దున్నపోతులగండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మరియు నియోజకవర్గంలోని సాగర్ ఎడమ కాలవ పరిధిలో ఉన్న వజీరాబాద్ మేజర్, ముల్కల కాలువ మేజర్ కాలువలు పలుచోట్ల ధ్వంసం అయ్యా యని,వాటి మరమ్మత్తు పనులను కూడా త్వరగా చేపట్టాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



# 13న జాతీయ మెగా లోక్ అదాలత్

### రాజీ పడదగిన కేసులో సద్వినియోగం చేసుకోవాలి

### రాజీ మార్గం రాజ మార్గ

### వన్ టౌన్ సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి

**నల్గొండ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి)**



ఈ నెల 13న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని వన్ టౌన్ సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి మంగళవారం సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

# ఆలేరు మండలంలో నూతన గ్రామపాలనాధికారుల బాధ్యతలు స్వీకరణ

**ఆలేరు, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర రెవెన్యూ శాఖలో కొత్తగా నియమించబడిన గ్రామపాలనాధికారుల నియామకాల్లో భాగంగా ఆలేరు మండలానికి ఐదుగురు అధికారులను కేటాయించారు. వీరిలో నలుగురు అధికారులు ఈ నెల 4వ తేదీన విధుల్లో చేరారు. కొలనుపాక-1 గ్రామానికి నరసింహ రెడ్డి, ఆలేరు గ్రామానికి శ్రీనివాస్, టంగుటూరు గ్రామానికి జహంగీర్, కొల్లూరు గ్రామానికి యాదయ్య లు నియామకం కాగా మంగళవారం మండల తహసిల్దార్ ఆంజనేయులు వారికి నియామక పత్రాలు అందజేశారు . ఈ నూతన అధికారులు సంబంధిత గ్రామాల్లో బాధ్యతలు స్వీకరించి ప్రజలకు సేవలు అందించనున్నట్లు మండల రెవెన్యూ కార్యాలయం తెలిపింది. గ్రామస్థాయి సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు, రెవెన్యూ సంబంధిత పరిపాలన వంటి అంశాలలో గ్రామపాలనాధికారులు కీలక పాత్ర పోషించనున్నారు. ప్రజలతో సమన్వయం కలిగి గ్రామాభివృద్ధికి కృషి చేస్తారని అధికారులు తెలిపారు.



## జి పి ఓ లకు గ్రాండ్ వెల్కమ్ చెప్పిన పాలకీడు తాసిల్దార్ కమలాకర్



**పాలకవీడు,సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి):**

పాలకీడు మండలంలో 14 రెవిన్యూ విలేజ్ లను ఆరు క్లస్టర్ గా విభజించి ఆరుగురు కొత్త జిపిఓ లను కేటాయించినారు. అందులో భాగంగా ఐదుగురు జిపిఓలు విధులలో జాయిన్ అయినారు. గతంలో రెవిన్యూ శాఖలో వీఆర్వోలుగా పని చేసి తిరిగి మళ్ళీ రెవెన్యూ శాఖలో జిపిఓ లుగా జాయిన్ కావడం చాలా సంతోషం అని తెలియజేశారు.నియమితులైన వారి పేర్లుఅలింగాపురం, బోత్తల పాలెం విలేజ్ లకు రాజు. గుడిగుంట్ల పాలెం, మూసి ఒడ్డు సింగారం, ఎల్లాపురం విలేజ్ లకు సతీష్. పాలకీడు, సజ్జాపురం విలేజ్ లకు ముత్తయ్య. జాన్ పహాడ్, కోమటికుంట యస్ కే మహబూబ్. గుండ్లపాడు, గుండబోయిన గూడెం ఖాసిం అలీ. మహంకాళి గూడెం, రావిపహాడ్, శూన్యపహాడ్ విలేజ్ లకు వెంకటేశ్వర్లు నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో పాలకీడు తాసిల్దార్, ఆర్ ఐ లు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లు, భూభారతి ఆపరేటర్, మీసేవ ఆపరేటర్, అటెండర్లు పాల్గొన్నారు.

## సంతకు వెళ్ళి వస్తుండగా ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

**ముగ్గురికి తీవ్ర గాయాలు**

**చికిత్స పొందుతూ ఒకరి మృతి**

గరిడేపల్లి, సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):
ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా ఒకరు మృతి చెందిన సంఘటన మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని రాయిని గూడెం గ్రామ శివారులో జరిగింది. స్థానిక ఎస్ఐ తెలేపిన వివరాల ప్రకారం చింతలపాలెం మండలం పరిధిలోని యర్రకుంట తండా గ్రామానికి చెందిన భూక్యా కృష్ణ(35) , భూక్యా బాధ్య(65), ధీరావత్ కమిలి(45)లు ద్విచక్ర వాహనం పై మిర్యాలగూడ మండల పరిధిలోని అవంతిపురం సంతకు గొర్రె పొట్టేళ్లను కొనుటకు వెళ్లారు . అక్కడ బేరం కుదరకపోవడంతో తిరిగి హుజూర్ నగర్ మీదుగా సొంత గ్రామానికి వెళ్ళే క్రమంలో రాయిని గూడెం శివారు కు చేరుకునే సరికి ఎదురుగా హుజూర్ నగర్ నుండి మిర్యాలగూడ వైపు వెళ్తున్న కార్ డ్రైవర్ కుమ్మరికుంట్ల ప్రణయ్ తన యెక్క వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా,నిర్లక్షంగా నడుపుకుంటు వచ్చి కృష్ణ మోటార్ సైకల్ కు టక్కర్ ఇవ్వడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హుజూర్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మద్యలో భూక్యా భాద్య చనిపోగా, గాయపడిన కృష్ణ,కమిలినీ మెరుగైన చికిత్స నిమిత్త%శీ% కోదాడ తరలించారు.మృతుని భార్య భూక్యా తిర్పి పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు.



# షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**




సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ, ఐపిఎస్ ఆదేశాల మేరకు, కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో క్రాంతి హై స్కూల్ నందు షీ టీమ్స్, సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ ఎస్ ఐ మల్లేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలపై వేధింపులు జరిగితే షీ టీమ్ నెంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు."టీ సేఫ్" యాప్ పై మహిళలు అవగాహన కలిగియుండాలని అన్నారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలు, గంజాయి, గేమింగ్ యాప్ మరియు లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమం నందు పాఠశాల ప్రిన్సిపాల్ రాపోలు శ్రీనివాస్ , షీ టీం మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత, సాయి జ్యోతి, నాగేంద్ర బాబు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలేరు తహసీల్దారు కార్యాలయం ఎదుట రైతు కుటుంబం నిరసన



**ఆలేరు, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తహసీల్దారు కార్యాలయం ఎదుట శారాజీపేట గ్రామానికి చెందిన రైతు కుటుంబం పెట్రోల్ డబ్బాతో ఆందోళనకు దిగింది. స్వాతంత్ర్య సమరయోధుడు కూరెళ్ల వీరయ్యకు చెందిన సర్వే నంబర్ 557/ఇ-3లోని 8 గుంటల భూమిను రెవిన్యూ సిబ్బంది లంచాలు తీసుకుని ఇతరుల పేర్లకు పట్టా చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. గత ఎనిమిది నెలలుగా తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్న తమకు న్యాయం చేయకుండా, ఇతరులకు మాత్రమే పట్టాలు జారీ చేయడం అన్యాయం అని వారు విమర్శించారు. లంచం ఇస్తేనే పని జరిపే రెవిన్యూ అధికారుల దోపిడీని నిలువరించాలని డిమాండ్ చేశారు.

## కొలనుపాక గోక్షేత్రంలో శ్రీమద్భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞం ప్రారంభం



**ఆలేరు, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి):**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామం లోని శ్రీ మాతా పితృ గోక్షేత్రం ప్రాంగణంలో భక్తి శ్రద్ధలతో శ్రీమద్భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఏడు రోజులపాటు జరిగే ఈ యజ్ఞంలో 11 మంది పండితులు మూల పారాయణం చేస్తారు.ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్‌కుమార్ శర్మ గారి ప్రవచనం భక్తులకు ఆధ్యాత్మిక ప్రసంగాలతో స్ఫూర్తినిస్తున్నారు. బ్రహ్మశ్రీ పులి సీతారామ శర్మ ఆధ్వర్యంలో శ్రీసూక్త, పురుషసూక్త హోమాలు, గణపతి, సుదర్శన హోమాలు నిర్వహించబడుతున్నాయి.భక్తుల కోరికల సాధన కోసం ప్రత్యేక హోమాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం మేధా దక్షిణామూర్తి హోమం, సంతాన ప్రాప్తి కోసం సంతాన గోపాలకృష్ణ హోమం, ఆరోగ్య రక్షణ కోసం మహాసౌర హోమం, వివాహ సిద్ధి కోసం స్వయంవర పార్వతి హోమం నిర్వహించారు. ఈ యజ్ఞం సందర్భంగా ప్రతిరోజూ మధ్యాహ్నం అన్నప్రసాదం భక్తులకు వితరణ చేస్తామని గోక్షేత్ర అధ్యక్షులు బిజుమళ్ల బిందుమాధవ శర్మ తెలిపారు. భక్తుల సహకారంతో విశేషంగా జరుగుతున్న ఈ సప్తాహ యజ్ఞానికి పెద్దఎత్తున భక్తులు హాజరై ఆధ్యాత్మిక స్ఫూర్తి పొందుతున్నారు.

## రాజపేట మండలంలో మరో మట్టి మాఫియా వేలుగులోకి....




**ఐదు రోజులుగా యదేచ్ఛగా అక్రమంగా మట్టి తరలింపు...**

**జెసిబి టిప్పర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు....**

**రాజాపేట, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**




రాజపేట మండలం బొందుగుల రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ క్షేత్రం నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను మంగళవారం సాయంత్రం పోలీసులు స్వాధీనం చేస్తున్నారు. బొందుగుల రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ భూమి నుండి ఐదు రోజులుగా ప్రత్యేక టిప్పర్లు ద్వారా జెసిబి సహకారంతో భారీగా మట్టి తరలిస్తుండగా పోలీసులు గమనించారు. ఆలేరు మండలం కొలనుపాక పరిధిలోని రాజనగరం సమీపంలో ఓవెంచర్ కు భారీగా మట్టిని తరలించారు. ఈ విషయంపై ఎస్ఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ కార్యవర్గం ఎన్నిక

## డివిజన్ అధ్యక్షులుగా పురం రాంబాబు



**నల్గొండ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్, నల్లగొండ డివిజన్ సర్వసభ్య సమావేశం స్థానిక రత్న ఫంక్షన్ హాల్ నందు నల్లగొండ జిల్లా కార్యదర్శి మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మ చెట్ల వెంకటయ్య, అధ్యక్షులు టి జైపాల్ రెడ్డి, కంపెనీ కార్య నిర్వాహ అధ్యక్షులు నేతకాని వెంకన్న, మేరెడ్డి రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. అనంతరం నల్గొండ డివిజన్ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగినది. డివిజన్ అధ్యక్షులుగా పురం రాంబాబు, డెంకల సత్యనారాయణ,డివిజన్ కార్యదర్శిలుగా తిరుగుడు శ్రీనివాస్ ,రామావత్ బాలు ,ఎస్ లింగస్వామి ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ మాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా కమిటీకి మరియు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# అనాధగా మారిన చిన్నారి నిత్యను ఆదుకోవాలంటూ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో లింగంగౌడ్ వినతి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 09,( ప్రజాజ్యోతి )**

: కుటుంబాన్ని కోల్పోయి అనాధగా మారిన చిన్నారి పున్నా నిత్య ను ప్రభుత్వం ఆదుకోవాలంటూ మంగళవారం బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ సచివాలయంలో రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు. ఈ నెల 5వ తేదీన నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం ఆగామోత్కూరుగ్రామానికి చెందిన చెందిన నిత్య తండ్రి పున్న సాంబయ్య, సోదరుడు శివమణిలు వినాయక నిమజ్జనం సందర్భంగా వేములపల్లి మండలం కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువలో ప్రమాదవశాత్తు పడి ఇద్దరరూ మరణించడం జరిగిందని.ప్రస్తుతం నిత్య బీసీ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతుండగా చిన్నప్పుడే నిత్య తల్లి మరణించడం,ప్రస్తుతం తండ్రి,అన్న చనిపోవడంతో అనాధగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆమెభవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆదుకోవాలని లింగంగౌడ్ కోరారు. ఆయనవెంట గోదా రవీందర్, భూపతి నరేశ్ గౌడ్ లు ఉన్నారు.



# దాడిని ఖండిస్తూ న్యాయవాదుల నిరసన

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**

జీడిమెట్ల కు చెందిన న్యాయవాది బండారు సురేష్ బాబు పై కొందరు దుండగులు దాడి చేసి గాయపరిచిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు పరచనట్లయితే దేశవ్యాప్తంగా న్యాయవాదులు ఉద్యమించి ప్రభుత్వాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. తమ విధుల బహిష్కరణ కు సహకరించాలని కోరుతూ బార్ అసోసియేషన్ చేసిన తీర్మాన కాపీలను రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, అదనపు జూనియర్



సివిల్ జడ్జి ఆయేషా సరీనా లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు ధూళిపాల శ్రీనివాసరావు, ఎం ఎస్ రాఘవరావు, ఉప్పల గోపాలకృష్ణమూర్తి, ఉదారి యాదగిరి, పాలేటి శ్రీనివాసరావు, రమణారెడ్డి, రామ లక్ష్మారెడ్డి, సైదా హుస్సేన్, రామినేని వెంకటేష్, చక్రాల వెంకటేశ్వర్లు, బానోతు శ్రీను నాయక్, గుగులోతు వెంకటేష్ నాయక్, రామారావు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా కవి కాళోజీ జయంతి



**అనంతగిరి, సెప్టెంబర్ 09 ప్రజాజ్యోతి :**

అనంతగిరి మండల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రముఖ కవి,స్వాతంత్ర్య సమరయోధుడు,ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ హిమబిందు ప్రజాకవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి అనంతరం వారు మాట్లాడుతూ కాళోజి తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష పాత్ర పోషించారు.ఆయన రచనలు సామాజిక చైతన్యానికి మార్గదర్శకాలు.ఆయన స్ఫూర్తితో మనమంతా తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,ఆర్ ఐ వెంకటనగేష్, జూనియర్ అసిస్టెంట్ మాధవి,ధరణి ఆపరేటర్ గణేష్,అటెండర్స్ పాల్గొన్నారు.

# హిందువులకు వెంటనేక్షమాపణ చెప్పాలి




**మునుగోడు, సెప్టెంబర్, 09,( ప్రజా జ్యోతి)**

మునుగోడు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెంబళ్ళ జానయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది మొన్న వినాయకుల నిమజ్జనం రోజున రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాలో వినాయక విగ్రహ మండపం దగ్గర పూజలో పాల్గొని ముస్లింలను %డ% క్రైస్తవులను పొగుడుతు వినాయక మండపాలలో పూజలు చేస్తున్నట్టు వారి నుంచి హిందువులను అవమానపరిచిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్షమాపణ చెప్పాలని లేదా చర్చిలలో మసీదులలో పాల్గొని హిందువుల పూజల గురించి వారికి వర్ణించాలని లేనిచో హిందువులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఈ కార్యక్రమానికి రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి మాజీ జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్ కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కర్నాటి లింగయ్య సీనియర్ నాయకులు నీరుడు రాజారామ్ మండల ప్రధాన కార్యదర్శి పందుల యాదయ్య మండల ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్. కొత్త శంకర్.చల్లేటి బ్రహ్మాచారి మండల కార్యదర్శి దం విష్ణు సీనియర్ నాయకులు నాతి నరసింహ %దీజేవీ% మండల ప్రధాన కార్యదర్శి స్వామి ఓడిగా పిట్టల రాములు తదితరులు పాల్గొన్నారు.

# పాలకవీడు మండలంలో ఆకస్మిక పర్యటన చేసిన జిల్లా విద్యాధికారి కె అశోక్



**పాలక వీడు, సెప్టెంబర్ 9 ( ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం లో మంగళవారం రోజు న జిల్లా విద్యాధికారి కే అశోక్ పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక పర్యటన చేశారు. ప్రాథమిక పాఠశాల, పాలకీడు లోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల, ప్రాధమిక పాఠశాలలను తనిఖీ చేసి భవిత నిర్మాణం గురించి అడిగి తెలుసుకొన్నారు. కాంప్లెక్స్ సమావేశంలో జరుగుతున్న బోధన పద్ధతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని వారికి తగు సూచనలు చేశారు. కేజీబీవీ పాఠశాలలు సందర్శించి భోజనం, వసతులగురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందించాలని వారికి సూచించారు. జాన్ పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రతిభాపాటవాలను పరిశీలించారు. వాటర్ ప్లాంట్ ను త్వరలోనే రిపేర్ చేయించాలని ఆదేశిస్తూ పాఠశాల మెయిన్ గేటును తక్షణమే రిపేర్ చేయించాలని ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి అధిక మార్కులు వచ్చేలా బాగా చదవాలని వారికి సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా విద్యాధికారితో పాటు మండల విద్యాధికారి వింజమూరు కాటయ్య, కేజీబీవీ ఎస్వోచ్ఓ సుజాత, జానపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కొండా లింగయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# అంగడిపేట పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేసిన అధికారులు

చండూరు సెప్టెంబర్ 9 ( ప్రజా జ్యోతి):

మంగళవారం చండూర్ హై స్కూల్ ఆవరణలో జరిగిన, రైజింగ్ తెలంగాణ 2047 లో భాగంగా 100 వ రోజు పూర్తయిన సందర్భంగా మన పాఠశాల నుండి డ్రాయింగ్ లో ఎంపిక కాబడిన వారికి చండూర్ మున్సిపల్ కమిషనర్ మల్లేశం, ఆర్డీవో శ్రీదేవి, మండల విద్యాధికారి ఊటుకూరి సుధాకర్ రెడ్డి చండూర్ హై స్కూల్ గెజిటెడ్ హెడ్మాస్టర్ కోటేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకుంటున్న మా విద్యార్థిని విద్యార్థులు. వారికి ఇవే మా హృదయపూర్వక అభినందనలు. మొదటి బహుమతి బోయపల్లి ప్రద్యుమ్న, ద్వితీయ బహుమతి పర్వతం అఖిల లకు బహుమతులు అందజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, తెలియజేశారు.



## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది - ఎంపీడీవో



కనగల్ సెప్టెంబర్ 9 ( ప్రజా జ్యోతి)

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఎంపీడీవో కె సుమలత అన్నారు. సోమవారం కనగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ టి సుధారాణి తో పాటు ఇతర అధ్యాపకులను ఎంపీడీవో శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కాంతయ్య, జలంధర్ రెడ్డి, రూప, శైలజ, ప్రసన్న, సుమలత, సంజీవ్, ఎస్ సురేష్, సురేష్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఆర్డీవో శ్రీదేవి



చండూరు సెప్టెంబర్ 9 ( ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల మేరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలో అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల నందు(మొత్తం 8 పాఠశాలలు) 3 అంశాలు అనగా 1. స్వచ్ఛ సర్వేక్షన్, 2. గ్లోబల్ వార్మింగ్ 3. వనమహోత్సవంల పై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. పాఠశాల వారిగా వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు చండూరు పురపాలక సంఘం తరుపున ప్రథమ, ద్వితీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో ఆర్డిఓ వి. శ్రీదేవి, మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం, ఎంఈఓ వి. సుధాకర్ రెడ్డి, హెడ్ మాస్టర్ కోటేశ్వర్ రెడ్డి, స్కూల్ టీచర్స్, వార్డ్ ఆఫీసర్స్, బి. సాయిరాం, జి. శ్రీరాములు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, ఏమ్. అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్స్, స్కూల్ పాల్గొనడం జరిగింది.

## హుండీ లెక్కింపు మొత్తం
## ఆదాయం రూ.21,40,040

మఠంపల్లి సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రములో మంగళవారము ఉదయం గం.ఎ 10–00లకు హుండీ లెక్కింపు కార్యక్రమము జరిగినది.ఇట్టి హుండీ లెక్కింపునకు దేవస్థాన అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు,విజయ్కుమార్,కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్ మరియు దేవాదాయశాఖ నుండి పర్యవేక్షణ నిమిత్తం టి.వెంకటచలపతి, కార్యనిర్వహణాధికారి చెన్నకేశవ స్వామి దేవస్థానం వారల సమక్షములో హుండీ లెంక్కింపు 15.05.2025 నుండి 08.09.2025 రెగ్యులర్ హుండీ ఆదాయం 5.20,86,660/-,అన్నదానము రూ.53,380/- మొత్తం కలిపి రూ.21,40,040/- లు వచ్చినవి. ఇట్టి హుండీ లెక్కింపులో శ్రీ సాయి సేవా సంఘం వారు 90మంది మరియు దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు లెక్కించారు.

## పలు మండలాలలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



కనగల్ సెప్టెంబర్ 9 ( ప్రజా జ్యోతి):

కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9 న ఘనంగా నిర్వహిస్తారు. కాళోజి తెలంగాణకు చెందిన మహాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాకవి. ఆయనను "పీపుల్స్ పోయెట్" అని కూడా పిలుస్తారు. తెలంగాణ ప్రభుత్వం ఈ రోజును రాష్ట్ర అధికారిక వేడుకల దినంగా జరుపుకుంటుంది. విద్యాసంస్థల్లో ఆయన జ్ఞాపకార్థం సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, పద్యపఠన పోటీలు నిర్వహిస్తారు. కాళోజి రచనలు, ముఖ్యంగా ఓరు రాత్రి, జ్ఞాపకాల జంఝావాతం, విశ్వంబర లాంటి కవిత్వాలు, సామాన్య ప్రజల హృదయాల్లో లోతైన ముద్ర వేశాయి. ఆయన జయంతి సందర్భంగా కాళోజి అవార్డులను ప్రభుత్వం ప్రకటిస్తుంది. కాళోజి జీవితం, రచనలు సమానత్వం, న్యాయం, మానవత్వం కోసం సాగిన పోరాటానికి ప్రతీక. ఈ వేడుకలు మనకు ఆయన ఆలోచనలను గుర్తు చేస్తాయి, కొత్త తరాలకు స్ఫూర్తినిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బి. యాదగిరి, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా కనగల్ మండలం కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కె సుమలత, కార్యాలయం సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నేపాల్‌లో రాజకీయ సంక్షోభం

### వరుసగా మంత్రుల రాజీనామాలు
### ఇప్పటికే ముగ్గురు మంత్రుల రాజీనామా
### దేశం విడిచేందుకు ప్రధాని ఓలి సిద్ధమైనట్లు వార్తలు

ఖాట్మాండు,

బంగ్లాదేశ్ తరవాత ఇప్పుడు నేపాల్ రాజకీయ సంక్షోభంలో చిక్కుకుంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు–చేసుకుంది. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తినట్లు తెలుస్తోంది. హిమాలయ దేశం నేపాల్‌లో సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం విధించడాన్ని నిరసిస్తూ ఆ దేశ యువత చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. వేలాది మంది జనరేషన్ జెడ్ ఆందోళనకారులు సోమవారం దేశ రాజధాని కాఠ్మాండులో చేపట్టిన ఉద్యమం రణరంగాన్ని తలపించింది. ఈ నిరసనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. యువత హింసాత్మక నిరసనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల నిషేధంపై నేపాల్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్‌తోసహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధిస్తూ ఈ నెల 4న తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. అయినప్పటికీ నిరసనలు చల్లారట్లేదు. మరోవైపు రాజధాని సహా పలు ప్రధాన నగరాల్లో సైన్యం మోహరించింది. ఆ దేశ ప్రధాని కేపీ ఓలి రాజకీయ సంక్షోభంలో ఇరుక్కున్నారు. ఇప్పటికే పలువురు కేబినెట్ మంత్రులు రాజీనామా చేశారు. హోంమంత్రి రమేష్ లేఖక్ అధికారికంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కేబినెట్ సమావేశంలో లేఖక్ తన రాజీనామాను ప్రధాని ఓలికి సమర్పించారు. ఆ తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి రామ్‌నాథ్ అధికారి, ఆరోగ్య శాఖ మంత్రి ప్రదీప్ పౌడేల్ కూడా తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొనే పరిస్థితి తలెత్తింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో నేపాల్ ప్రధాని కేపీ ఓలి దేశం విడిచి పారిపోయేందుకు సిద్ధమైనట్లు– వార్తలు వస్తున్నాయి. ఆయన దుబాయ్ కి వెళ్లేందుకు రెడీ అవుతున్నట్లు– సమాచారం. హిమాలయ ఎయిర్‌లైన్స్ అనే ప్రైవేట్ విమానయాన సంస్థకు చెందిన ÷–లఫైట్‌లో ఆయన దుబాయ్ వెళ్లేందుకు సిద్ధమైనట్లు– తెలిసింది. ఆయన ఇప్పటికే ఉప ప్రధాన మంత్రికి తాత్కాలిక బాధ్యతలు కూడా అప్పగించినట్లు– మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఓలి వైద్య చికిత్స నిమిత్తం దుబాయ్ వెళ్తున్నట్లు– ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 4వ తేదీన నేపాల్ ప్రభుత్వం సోషల్‌మీడియాపై నిషేధం విధించింది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా మద్దతుదారులు ఆందోళనలకు పిలుపునిచ్చారు. వారి పిలుపుమేరకు యువత సోమవారం భారీ ఎత్తున నిరసనలు నిర్వహించారు. ఆ దేశాధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాని నివాసాలను చుట్టుముట్టారు. దీంతో పోలీసులు కాల్పులు జరపడంతో 19 మంది మృతి చెందారు. అయినప్పటికీ.. నేపాల్ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. రెండోరోజు మంగళవారం కూడా పెద్దఎత్తున యువత వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచే పార్లమెంటు– వెలుపల రోడ్లని ఆందోళనకారులు నిర్బంధించారు. కలంకి వంటి ప్రాంతాలతోపాటు– మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఆందోళనకారులు రోడ్లను నిర్బంధించారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం మంగళవారం నేపాల్‌లోని భారత పౌరులకు కీలక సూచన జారీ చేసింది. భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రకటనలో నేపాల్‌లోని పరిస్థితిని గమనిస్తున్నామని తెలిపింది. ఈ క్రమంలో అక్కడ ఉన్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలు, నిబంధనలను పాటించాలని తెలిపింది. ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరు సహనంతో వ్యవహరించి, సమస్యలను శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆశిస్తున్నామని వెల్లడించింది. దీంతోపాటు మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు– వెల్లడించింది. అత్యవసర ప్రయాణాలు తప్పించి, నిరసనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరింది. శాంతియుత వాతావరణం తిరిగి నెలకొనేంతవరకూ జాగ్రత్తలు తీసుకోవాలని విదేశాంగశాఖ కోరింది. నేపాల్‌లో ఉన్న భారతీయ పౌరుల భద్రతే ప్రధానం అన్న నమ్మకంతో ఈ అడ్వైజరీని జారీ చేసింది. మొదట్లో ఈ ప్రదర్శనలు శాంతియుతంగానే జరిగాయి. కానీ, కొందరు ఆందోళనకారులు పోలీసు బ్యారికేడ్‌లను దాటి నిషేధిత పార్లమెంట్ ప్రాంతాల్లోకి వెళ్లారు. అక్కడ కొంతమంది నీటి బాటిళ్లు, చెట్ల కొమ్మలు పోలీసుల మీదకు విసిరారు. దాంతో పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లతో స్పందించారు. ఒక దశలో పోలీసులు తట్టుకోలేక పార్లమెంట్ కాంపౌండ్‌లోకి వెనక్కి వెళ్లిపోయారు. ఈ గొడవలో 19 మంది చనిపోయారు. దీంతో ప్రభుత్వం పార్లమెంట్, ముఖ్య కార్యాలయాలు, రాష్ట్రపతి భవనం చుట్టూ కర్ఫ్యూ విధించింది.